సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

గురువారం 30 జనవరి 2025 , పేజీలు 06

# అదిలాబాద్ - మంచిర్యాల





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




## రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డా.సి.సువర్ణ**

మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :

రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో సరైన అనుమతులతో రోడ్లు, బాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డా.సి.సువర్ణ అన్నారు. బుధవారం హైదరాబాద్లోని అరణ్య భవనంలోని పి.సి.సి.ఎఫ్. కార్యాలయం నుండి ఇరిగేషన్, క్యాట్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీలోని జిల్లాల కలెక్టర్లు అటవీ అధికారులు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నల్గొండ, మంచిర్యాల, మహబూబాబాద్, ములుగు అటవీ డివిజన్లలో పర్యావరణ,వన్యప్రాణి సంరక్షణ శాఖలకు సంబంధించి అనుమతుల కొరకు సరైన పత్రాలతో ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో రాచెర్ల నుండి అర్జునగుట్ట మీదుగా వెచల్లి, రొయ్యలపల్లి, సిర్సా, అన్నారం వరకు 7 మీటర్ల వెడల్పుతో 7.4228 హెక్టార్లలో బి.టి. రోడ్డు నిర్మాణానికి, నల్గొండ డివిజన్లో బాలన్సింగ్ రిజర్వాయర్, మహబూబాబాద్ డివిజన్లో రహదారి వెడల్పు, బి.టి. రోడ్లు, ములుగు డివిజన్ పరిధిలో రహదారుల నవీకరణ కొరకు సరైన వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, రోడ్లు-భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు హాజరయ్యా



## ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్లో నాణ్యత పాటించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌లలో నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కొనసాగుతున్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాంటీన్‌లో ఆహార పదార్థాల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,



క్యాంటీన్‌కు వచ్చే వారికి రుచికరమైన ఆహారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ,క్యాంటీన్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మండలంలో

## ఇన్ఫర్మేషన్ ఫెసిలిటీ సెంటర్



2లో

- ప్రతి రోజూ మండలంలో అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరణ- పైలెట్ ప్రాజెక్టు ప్రజావాణిగా ఆదిలాబాదు జిల్లా ఎంపిక
- జిల్లా పాలనాధికారి రాజర్షి షా

## పవర్ ప్లాంట్ కార్మికులు న్యాయపరమైన బెనిఫిట్స్ ఇచ్చే వరకు కంపెనీ భూములు అమ్మకూడదు

**-శాలివాహన పవర్ ప్రాజెక్ట్ కార్మికులు**

మంచిర్యాల టౌన్,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్ :

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలోని శాలివాహన పవర్ ప్రాజెక్ట్ వద్ద కార్మికులు గత 10రోజులుగా తమకు రావలసి నబెనిఫిట్స్ కోసం రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు.ఈ




సందర్భంగా కార్మికుల సంఘం అధ్యక్షులు కుంటాల శంకర్ మాట్లాడుతూ డిసెంబర్ 6 2002 వ సంవత్సరంన శాలివాహన పవర్ ప్రాజెక్ట్ ప్రారంభమైంది అని,అప్పటి ప్రభుత్వం తో శాలివాహన పవర్ ప్రాజెక్ట్ యాజమాన్యం 20 సంవత్సరాల పవర్ పరిచస్ అగ్రిమెంట్ చేసుకున్నారు.కంపెనీ ప్రారంభం దశలో సుమారు 300 మంది కార్మికులతో ఉత్పత్తి ప్రారంభమైంది.2022 డిసెంబర్ 6న 20 సంవత్సరాల పవర్ పరిచస్ అగ్రిమెంట్ ముగిసిపోయింది.కంపెనీ పవర్ పరిచస్ అగ్రిమెంట్ రెన్యువల్‌కు ప్రయత్నం చేయకపోగా,కొద్దీ కొద్దీగా కార్మికులును తగ్గించారు. ( మిగితా...2లో )

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

ఆసిఫాబాద్ ప్రతినిధి 29 జనవరి సూర్య మేజర్ న్యూస్

జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, వాణిజ్య రంగాలలో ఉపాధి కల్పన కొరకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని



సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ, మెప్మా, జిల్లా ఉపాధి కల్పనా శాఖ, క్రీడల యువజన శాఖల అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, వాణిజ్య రంగాలలో ఉపాధి కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఔత్సాహిక నిరుద్యోగ ( మిగితా...2లో )

నాగోబా దేవతకు

## మహా జలాభిషేకం

అదిలాబాద్(ఇంద్రవెల్లి ) జనవరి 29, మేజర్ సూర్య న్యూస్:

.రాష్ట్రములో నే రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన కెస్లాపూర్ లోని నాగోబా దేవత మహా పూజ పుష్యమాసం మంగళవారము అర్ధరాత్రి జరిగింది. ఈ పూజకు జిల్లా కలెక్టర్, రాజర్షిషా,ఐటీడీఏ పిఓ కుష్బూ గుప్తా, జిల్లాఎస్పీ గౌస్ ఆలం, పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్





ఎమ్మెల్యే వేడమ బొజ్జో ఎమ్మెల్సీ దండే విటల్ జిల్లా మండలం అధికారులు నాయకులు,తదితరులు హాజరయ్యారు. ( మిగితా 2లో )

## ప్రతీ మండలంలో ఇన్ఫర్మేషన్
# ఫెసిలిటీ సెంటర్
### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 27 వ తేది నుండి ప్రారంభమైన పైలెట్ ప్రాజెక్టు ప్రజావాణి ప్రతీ మండలంలో ఇన్ఫర్మేషన్ ఫెసిలిటీ సెంటర్ (సమాచార ,సహాయ కేంద్రం ఐఎఫ్సి) ద్వారా ప్రజావాణి కార్యక్రమం ప్రతి రోజూ మండలంలో అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. పైలెట్ ప్రాజెక్టు ప్రజావాణి కార్యక్రమం మన జిల్లాను ఎంపిక చేసి ప్రారంభించిన అర్జీల స్వీకరణ కు అనూహ్య స్పందన వస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయా మండలాల ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ సెంటర్ లకు వచ్చే అర్జీదారులు రెవెన్యూ, ఉపాధి హామీ, పెన్షన్, రేషన్ కార్డులు, త్రాగునీరు, విద్యుత్ సమస్యల పై దరఖాస్తులు సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా అదిలాబాద్ రూరల్ ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి ఫెసిలిటీ సెంటర్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజలకు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల స్టేటస్ ను తెలియజేయాలని , మండల ప్రజావాణి కేంద్రాన్ని, గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ, ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించిన గ్రామసభలో 1,038 రావడం జరిగిందని, వాటి డేటా ఎంట్రీ పూర్తిచేయడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయితీ వారీగా వివరాలు తమ వద్ద ఉంచుకోవాలని అన్నారు. ప్రజలకు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల స్టేటస్ ను తెలియజేయాలని అన్నారు. ఏమైనా సందేహాలు, దరఖాస్తు చేయాలనుకుంటే మండల కేంద్రంలో ఇన్ఫర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు అవగాహనా కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి , చెక్ డ్యామ్, పొలం బాటా రోడ్లకు సంబంధించి మంజూరైన పనులను రెండు నెలల్లోగా పూర్తీ చేయాలనీ అన్నారు. వాటితో పాటు పౌల్ట్రీ షెడ్, మదర్ పౌల్ట్రీ షెడ్లు, నర్సరీలపై టిఎ, ఎంపీఓ, ఏపిఓ.లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామపంచాయితీ, అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్లకు ఎక్సపెండెచర్ బుక్ చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ,ఎంపిఓ.లు ప్రత్యేక ఎంపీడీఓ, ఫీల్డ్ అసిస్టెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

యువత నుండి దరఖాస్తులు స్వీకరించి నైపుణ్యత, విద్యార్హత, నివాస ప్రాంతం మొదలైన ప్రాధాన్యతల ఆధారంగా ఉద్యోగ సమాచారాన్ని అందించాలని తెలిపారు. అంతర్జాలం వేదికలలో మ్యానుఫ్యాక్చరింగ్, ఐ. టి. ఫార్మా, వ్యవసాయం ఇతర అనేక రంగాలకు సంబంధించి ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు నిరుద్యోగ యువతకు నైపుణ్యం, అనుభవం, అర్హతలను తెలియపరుస్తూ ఉద్యోగాలు ప్రకటిస్తున్నారని, ఈ క్రమంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు అవకాశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని యువతకు వివిధ కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడి జాబ్ మేళాలను నిర్వహించి ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద అందిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి సమీక్షించారు. జిల్లాలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద చేతివృత్తుల వారు సుమారుగా 2 వేల 654 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు శిక్షణ పూర్తి చేసిన వారిలో 452 మందికి బ్యాంకుల నుండి ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా దరఖాస్తులను త్వరగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలని, పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, సిర్పూర్ కాగిత పరిశ్రమ ప్రతినిధులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు, విశ్వకర్మ అమలు కమిటీ సభ్యులు ధోని శ్రీశైలం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోబా దేవతకు
# మహా జలాభిషేకం

**మొదటి పేజీ తరువాయి...**



### సాంప్రదాయ బద్దంగా ఆలయ ప్రవేశం..

మర్రిచెట్టు వద్ద బస చేసిన మెస్రం వంశీయులు గోవాడ వద్దకు చేరారు. పూజారి(ఖటో డ) మెస్రం కోసు,హన్మంతు, ధర్ము ప్రధాన్ లు దాదే రావ్, తిరుపతి,పటేల్ వెంకట్ రావ్ ల ఆధ్వర్యములో గంగాజలంతో ఆలయ ప్రవేశం చేశారు.గంగా జలం ఝరి ని ఆలయం వెనుక భద్ర పరిచారు.

### పుట్ట తయారీ..

నాగోబా పూజకు ఉపయోగించే



కొత్తకుండలను వారి ఆచార సాంప్రదాయం ప్రకారం మెస్రం వంశీయుల ఆడబిడ్డలకు పటెళ్ల ఆధ్వర్యములో అందజేశాశారు.మెస్రం ఆడబిడ్డలు ముసుగు వరకు తెల్లటి వస్త్రం ధరించి వరుసలో వెళ్లి కోనేరు నుంచి తెచ్చిన నీటితో కొత్త పాము పుట్టను తయారు చేశారు. ఈ పుట్ట తయారీలో మెస్రం అల్లుళ్లకు పెద్ద పీఠ ఉంటోంది.వీరు పాత పుట్టను తవ్వి మెత్తటి మట్టితో కొత్త పుట్టను తయారు చేశారు.వీరికి మెస్రం ఆడపడుచులు నీటిని పోస్తూ పుట్ట తయారీకి సహకిరించారు.ఇలా ఏడు దేవతల పేరిట ఏడు పుట్టలను తయారు చేశారు.వారి ఆచార సాంప్రదాయం ప్రకారం మొక్కులు తీర్చుకున్నారు.

### నాగోబా మహా జలాభిషేకం..

కోనేరు నుంచి కొత్తకుండల్లో తెచ్చిన నీటితో ఆలయాన్ని శుద్ధి చేశారు.వారి సాంప్రదాయం వాయిద్యాలైన కాలికొమ్, పెప్రీ,డోలు ను వాయిస్తూ కాగడాలను వెలిగిస్తూ పూజను ఆరంభించారు.పూజారి కోసు గోదావరి నది హస్తినమడుగు నుంచి తెచ్చిన గంగా జలముతో నాగోబాకు జలాభిషేకం చేశారు.పూజ సమయములో రాగి చెంబులో పాలు, నవధాన్యాలతో కూడిన నైవేద్యాన్ని వుంచి దానిపై తెల్లటి వస్త్రం తో కప్పి వుంచారు. ఈ వస్త్రం పైకి కదిలే వరకు వాయిద్యాలను వాయిస్తూ నే ఉంటారు. ఈ పూజ వేళలో ఆలయములో కేవలం మెస్రం వంశీయుకే అనుమతి ఉంది.ఇతరులకు లోనికి ప్రవేశం నిషిద్ధం.రాగి చెంబు పై ఉంచిన వస్త్రం కదిలే వరకు పూజను చేశారు.వస్త్రం పైకి కదిలినప్పుడు నాగ దేవత పాలు తాగినట్లు వారి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈ పూజ అర్థ రాత్రి వరకు కొనసాగింది. ఈ రోజు నుంచి నాగోబా జాతర అధికారిగా ఆరంభమైంది. ఈ జాతర ఏనిమిది రోజులవరకు కొనసాగుతుంది.

కొత్త కోడళ్ళ భేటింగ్(పరిచయం)నాగోబా మహా పూజ అనంతరం కొత్త కోడళ్ళ భేటింగ్ (పరిచయం) అర్ధరాత్రిలో నిర్వహించారు.మెస్రం వంశీయుల్లో పెళ్లి అయిన ప్రతి కోడలు ఈ నాగోబా సన్నిధిలో తమ కుల పెద్దలకు సమక్షంలో భేటింగ్ నిర్వహించడం ఆచారం.ఇక్కడ భేటింగ్ అయిన తర్వాతనే నాగోబా దర్శనానికి అనుమతి వుంటోంది.అంతవరకు వీటికి ఆలయ ప్రవేశం,దర్శనం చేయడం నిషిద్ధం.



## పవర్ ప్లాంట్ కార్మికులు న్యాయపరమైన బెనిఫిట్స్ ఇచ్చే వరకు కంపెనీ భూములు అమ్మకూడదు
### -శాలివాహన పవర్ ప్రాజెక్ట్ కార్మికులు

**మొదటి పేజీ తరువాయి...**

కంపెనీ,మూసివేసే సమయానికి పర్మనెంట్ కార్మికులు సుమారు 120మంది ఉండగా,100మంది పరోక్షంగా కంపెనీ పై ఆధారపడిన్నారు.కంపెనీ ప్రారంభం సమయంలో ఈ ప్రాంతంలో కంపెనీ స్థాపించడానికి సుమారు 20ఎకరాల భూమి 20వేలు నుండి 30వేలకు సేకరించారు.నేడు ఆ భూముల ధరలు కోట్లల్లో ఉండడంతో



కంపెనీ నడపడం కంటే,కంపెనీ మూసివేసి భూములు అమ్మడం లాభం అని యాజమాన్యం భావిస్తున్నారు అని అన్నారు.కార్మికులు పలుమార్లు ప్రభుత్వం,యాజమాన్యం వద్ద కు వెళ్లి కంపెనీ పవర్ పరిచస్ అగ్రిమెంట్ పొడిగించాలని కోరిన ఉపయోగం లేకపోయింది.యాజమాన్యం కార్మికులను రోడ్డున పడేసి భూములు అమ్ముకొని లబ్ది పొందాలని చూస్తుంది అని అన్నారు.కంపెనీ మూసేసి 26నెలలు అయితున్న తమకు రావలసిన న్యాయమైన బెనిఫిట్స్ కూడా ఇవ్వకుండా యాజమాన్యం మొండి వైఖరితో వ్యవరస్తుంది అని,కంపెనీ యజమాని మల్కా కొమరయ్య గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో పార్లమెంట్ సీట్ ఆశిస్తున్నారని తెలిసి కంపెనీ ఎదుట సుమారు 50 రోజులు నిరాహార దీక్ష తో నిరసన చెప్పటం అని అన్నారు.ఇపుడు మెదక్, ఆదిలాబాద్,కరీంనగర్,నిజామాబాదు టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ తరుపున పోటీలో ఉన్నారు అని,కొమురయ్య కంపెనీలో పని చేసిన కార్మికుల న్యాయమైన బెనిఫిట్స్ ఇచ్చి,రాజకీయ సేవ చేసుకోవాలని హితావు పలికారు.కంపెనీ భూమలు అమ్ముకొని కొమరయ్య,కార్మికులకు నష్టం చేయాలని చుస్తే,కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ నెల 31న వరంగల్ జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జరిగే జాయింట్ మీటింగ్లో కార్మికుల న్యాయమైన బెనిఫిట్స్ ఇవ్వాలని,లేనిపక్షణ కంపెనీ భూములలో తాము గుడిసెలు వేసుకుంటామని హెచ్చరించారు.ఈ దీక్షలో కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కాయితీ శ్రీనివాస్,ఈసారిపు శంకర్,కయితీ బుచ్చయ్య,సిరిపురం తిరుపతి, జి.ఎలయ్య, మైదాం సత్యనారాయణ,సి హెచ్ చందు,అసరి పోశం,కార్మికులు పాలుగోన్నారు.

## ప్రతీ విత్తనం మొలకెత్తేలా చర్యలు తీసుకోవాలి
### - ఎంపిడివో ప్రవీణ్ కుమార్

**వాంకిడి జనవరి 29,సూర్య మేజర్ న్యూస్**

లక్ష్యానికి అనుగుణంగా ఏర్పాటు చేసిన నర్సరీలలో నాటిన ప్రతీ విత్తనం మొలకెత్తేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడివో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బంబార, గోయెగాం, సోనాపూర్ గ్రామ పంచాయతీలలో చేపడుతున్న నర్సరీ పనులను ఏపివో శ్రావణ్ కుమార్తో కలిసి పరిశీలించారు. నిత్యం ఉదయం, సాయంత్రం వాటరింగ్ చేయాలని, కలుపు లేకుండా చూడాలని సూచించారు. ప్రైమరీ బెడ్లలోనూ విత్తనాలు నాటి మొక్కలు పెంచాలని తెలిపారు. జీపీల డిమాండ్కు అనుగుణంగా మొక్కల పెంపకాన్ని చేపట్టాలని కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.



ఆదివాసీల సంస్కృతి,

# సాంప్రదాయలు గొప్పవి

### - జిల్లా ఆడిషనల్ ఎస్పీ చిత్తరంజాన్

**తిర్యాణి, జనవరి 29 సూర్య మేజర్ న్యూస్**



ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయలు గొప్పవని జిల్లా ఆడిషనల్ ఎస్పీ చిత్తరంజాన్ అన్నారు.బుధవారం మండలంలోని గడలపెల్లి గ్రామంలో నిర్వహించిన వహండి కూపర్ లింగో పూజ కార్యక్రమంకు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ తో కలిసి హాజరు అయ్యారు. అనంతరం సాంప్రదాయ బద్దంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు సోయం చిన్నన్న రచించిన కోయ పుణ్యం అనే పుస్తకంను వారు ఆవిష్కరించారు.



అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ పోలిసులను కుటుం సభ్యులకు బావించి సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ మాట్లాడుతూ కూపర్ లింగో ఆలయంతో పాబు మారుమూల ప్రాంతాలలోని ఆలయాల అభివృద్ధి కోసం ఆవసరమగు నిధుల మంజురు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నాట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం కమీటి నిర్వహకులు డిమాండ్ల తో కూడిన వినతిపత్రంను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోండ్వాన పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు అర్జు మాస్టార్ జిల్లా సర్మెడి మోతిరాం పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి వెడ్మ కమల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు పనులు ప్రారంభం

**లక్ష్మణచాందా, జనవరి 29,సూర్య మేజర్ న్యూస్**

లక్ష్మణచాందా మండలంలోని మునిపల్లి గ్రామంలో యం.జి.న్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల నుండి 10లక్షలు రూపాయలు



మంజూరు కావడం జరిగింది. ఈ పనులను బుధవారం తాజా మాజీ సర్పంచ్ కె.వెంకట్ రెడ్డి ,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ న్.చిన్న రాజారెడ్డి , మాజీ సర్పంచ్ యం.గంగాధర్,మాజీ ఉప సర్పంచ్ ర్.రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్ నాయకులు ఎస్. రాజారెడ్డి, రాజశేఖర్,నరేష్, నవీన్,భీంరెడ్డి, గోపాల్, గ్రామ ప్రజలు పాలొగొన్నారు.

# తాండూరులో రోడ్డు భద్రతా నియామాలపై కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి(తాండూరు), సూర్య మేజర్ న్యూస్:**

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తాండూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో వాహనదారులకు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఆటోలు,ఇతర వాహనాల చోధకులు సిట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని కళాకారులు తమ ఆట-పాట ద్వారా వివరించారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన అన్ని ధృవ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని,వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద



ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తుందని, వాహనదారులు ఈ సూచికలను అనుసరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సూర్య పత్రికలో వచ్చిన కథనానికి

# స్పందించిన అధికారులు

**సారంగాపూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇల్లు కోటాలో దివ్యాంగులకు అన్యాయం జరిగిందని సారంగపూర్ మండల కేంద్రానికి చెందిన పిట్ల అంజయ్య ఆందోళన గురి అయ్యాడని వచ్చిన కాధనానికి ఎంపీడీవో లక్ష్మి కాంతారావు స్వయంగా వారి ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకొని తప్పకుండా దరఖాస్తు మరో సారి పరిశీలించి తగు న్యాయం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల అధికారి లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని కల్పిస్తామని మండలంలో పంచాయతీ సెక్రటరీ పీల్డ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా దివ్యాంగులకు ఉపాధి







కల్పించాలని గ్రామ సమీపంలో దగ్గరగా పని చూపాలని వీరికీ ఇబ్బందులకు గురి చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యంగుల కొరకు ఎన్నో పథకాలు తీసుకువచ్చిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.స్వయంగా మండల అధికారి తమ ఇంటికి వచ్చి పరిశీలించి న్యాయం చేస్తామని తెలుపగా బాధిత కుటుంబం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మ రెడ్డి ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ కృష్ణ ఎన్ఆర్ఈజీఎస్ టీఏ సునిల్ కారోబార్ ఉమా మహేష్ దిశా ఫౌండేషన్ సభ్యులు దొడ భోజన్న సైదు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కాసిపేట,జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని వివిధ లబ్ధిదారులకు బుధవారం కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఐదుగురీ లబ్ధిదారులకు మొత్తం రూ.124000 ల చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. సీఎం నిధి నుండి లబ్ధిపొందిన వారు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి రౌతు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గొలేటి స్వామి,గుండా రాజ్ కుమార్,వెంకన్న,దేవేందర్,సల్మాన్,పోషం సురేష్,రాజ్ కుమార్ ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్‌ను రోడ్డు ప్రమాదాల రహిత

# జిల్లాగా మార్చాలి

**నిర్మల్ జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

**- ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి - మహిళలు వేడుకలు,పండుగలలో బహుమతులు, మిఠాయిలకు బదులుగా సోదరులకు హెల్మెట్‌లను బహుమతిగా ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా, స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రవాణా శాఖ అధికారులు కలెక్టర్ కు పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాల నియంత్రణ చర్యలను చేపట్టడం ద్వారా 23 ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. హెల్మెట్ లేని డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. భద్రత నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడు కి కచ్చితంగా వాహన బీమా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగితే, బాధిత కుటుంబాలకు బీమాతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, వాహనదారులందరికీ బీమా, లైసెన్స్ కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో ‘గిఫ్ట్ ఎ హెల్మెట్’ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు వేడుకలు, పండుగలలో బహుమతులు, మిఠాయిలకు బదులుగా సోదరులకు హెల్మెట్‌లను బహుమతిగా ఇవ్వాలి అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి కలెక్టర్, ఇతర అధికారులు కలిసి హెల్మెట్ లను అందజేశారు. జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రారెడ్డి లు, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలి, ఆటో యునియన్ అధ్యక్షులు మల్లేష్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు, ఎన్సీసీ విద్యార్థులు, డ్రైవర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# "ప్రపంచ గిన్నిస్ రికార్డులో ఆదివాసి సకల కళ డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందానికి అరుదైన గౌరవం

**ఇచ్చోడ, జనవరి 29,సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘానికి ప్రపంచ గిన్ని స్ రికార్డులో స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూదేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జయతి జయ మామ భారతం అనే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం తరఫున మా బృందానికి అవకాశం రావడం అలాగే ప్రపంచ గిన్నిస్ రికార్డులో స్థానం దక్కడం మా అదృష్టమని భావిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే దేశ నలుమూలల నుండి అనేక ప్రాంతాల నుండి కళాకారులు రావడం మాతో కలవడం మేమంతా కలిసి నృత్యం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈ కీర్తిని మాకు దక్కించిన భారత సంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సాంస్కృతిక శాఖ సెక్రెటరీ అరునిష్ చావ్లా సంగీత్ నాటాక్ అకాడమీ డాక్టర్ సంధ్యారాణి, వారికి మా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ నెల రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఢిల్లీలో మారుమూల ప్రాంతమైన మా ఆదిలాబాద్ జిల్లా నుండి మేము రావడం నెల రోజులపాటు ఉండడం విశేష పూర్వకంగా ఇక్కడ ప్రదర్శన చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు గంగారం నాగేష్ భాస్కర్ లక్ష్మణ్ సంజీవ్ సందీప్ సాగర్ పరుశు రాం శ్రీకాంత్ ప్రకాష్ గోవింద్ రావ్ గంగారం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.






## నూతన ఎంపీడీవోను
# శాలువతో సత్కరించిన అధికారులు

**చింతలమానేపల్లి,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో ఎంపీఒగా బాధితులు నిర్వహిస్తున్న,డబ్బా గ్రామపంచాయితి ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి మండలానికి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించినందున అధికారులు బుధవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా (బాబాసాగర్) అవార్డు పొందిన గాండ్ల శంకర్ , ఉత్తమ మిషన్ భగీరథ ఏ ఈ గా అవార్డు పొందిన ఉదయ్ వీర్ సింగ్ లను శాలువాలతో సత్కరించి అభినందించారు. మండలంలో ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించి వేరే మండలానికి బదిలీ అవుతున్న కోట ప్రసాద్ ను చాలువతో సత్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాల నిమిత్తం మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తామన్నారు. అలాగే డబ్బా గ్రామపంచాయతీ గ్రామస్తులు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డిని చాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# భక్తి సరదాలతో జై జంగు జై లింగు దీక్షలు

**గుడిహత్నూర్: జనవరి29మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని సోయం గూడాలోని శ్రీ శ్రీ సద్గురు హిందూ సమాజంలో అనేక దేవుళ్ళ పేరట దీక్షలు స్వీకరించడం జరుగుతుంది కానీ నేటి కాలంలో ఆదివాసీ సైతం గత కొన్ని సంవత్సరాల నుండి వారి పెరసాపెన్ జంగు భాయి పేరట జై జంగు జై లింగు దీక్షలను స్వీకరిస్తున్నారు ప్రతి ఏడాది పుష్య మాసంలో 21 రోజు ల పాటు దీక్ష సేకరించారు ఏడాది ఆదివాసీ అధిక సంఖ్యలో దీక్షలను స్వీకరించి భక్తి శ్రద్ధలతో దీక్షలను కొనసాగిస్తున్నారు దీక్షలు ధరించిన మహిళలు పురుషులు ప్రజాప్రతినిధులు నాయకులు కాళ్లకు చెప్పులు లేకుండా నియమనివాళి సంప్రదాయ రీతిలో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తూ దీక్షలను కొనసాగిస్తాన్నారు హిందువులు దేవుళ్ళ పేరిట దీక్షలు కొనసాగిస్తుండగా ఆదివాసీలు జంగు భాయ్ పేరట దీక్షలను కొనసాగిస్తూ ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నారు ప్రతిరోజు దీక్ష పరువులు పూజలు నిర్వహిస్తూ నియామక నిబంధనలతో భక్తి మార్గంలో దీక్షలను కొనసాగిస్తున్నారు పెద్దలే కాకుండా యువకులు, మహిళలు, దీక్షలను ధరిస్తూ ఆధ్యాత్మిక మార్గం వైపు నడుస్తున్నారు మండలంలోని సోయంగూడాలో శివాలయంలోని జంగుబాయి దీక్షల స్వీకరణ ప్రతి ఏడాది జంగు బాయి దీక్షల స్వీకరిస్తున్నారు గురువు శ్రీ శ్రీ సద్గురు శక్తి బాబా దీక్షలను స్వీకారంచుట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు ఆదివాసీలు అన్ని సమాజప్రజలకు ఆదర్శంగా ఆధ్యాత్మిక మార్గం వైపు నడుస్తున్నారు జంగు భాయి పేరట జై జంగు జై లింగు దీక్షలునిర్వహిస్తాఅధ్యాత్మిక మార్గాన్ని పెంపొందిస్తున్నారు.





# పురుగుల మందు సేవించి ఆతహత్య

**కాసిపేట, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామానికి చెందిన రత్నం రాజలింగు (56) రిటైర్డ్ సింగరేణి కార్మికుడు కీళ్ల నొప్పులు, కళ్ళు కనబడకపోవడం వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఈ నెల మంగళవారం కాసిపేట గ్రామ శివారులో ఉన్న టేకు చెట్ల ప్లాంటేషన్ లో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకొని చనిపోయి ఉండగా కాసిపేట గ్రామస్థుడైన దాగం కొండయ్య చూసి మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చాడని మృతుడి కుటుంబానికి కొడుకు రత్నం అనువర్మ పిర్యాదు మేరకు కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళ రక్షణ..మా ప్రధాన లక్ష్యం

## - మహిళా వసతి గృహాల వద్ద సిసి టివి కెమెరాలు,సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు తప్పనిసరి -మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్

**మంచిర్యాల టౌన్,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్ళు,బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ప్రభుత్వ ప్రైవేట్ బాలికల,మహిళా వసతి గృహాలకు సంబంధించిన బాధ్యులను,వార్డెన్ లనుమంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ సమావేశపరచారు. ఈ సమావేశములో బాలికల,మహిళల రక్షణ,భద్రత మంచిర్యాల జోన్ పోలీస్ ప్రధాన బాధ్యత లక్ష్యం అని డీసీపీ పేర్కొన్నారు. హాస్టల్ లలో తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యల గురించి,సి.సి.టి.వి.కెమెరా ల ప్రాముఖ్యత గురించి,సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు గురించి వివరంగా చర్చించి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. మహిళా కళాశాలల





ప్రిన్సిపాళ్లు,బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలికల,మహిళల హాస్టల్ వార్డెన్ లకు డీసీపీ సూచనలు ఇస్తూ,హాస్టల్ యాజమాన్యం తమ హాస్టల్ లో తప్పనిసరిగా సి.సి.టి.వి.కెమెరాలు 30 రోజుల నిలివిడి సామర్థ్యం కలిగినవి, రిసెప్షన్,కారిడార్,నలువైపులా పరిసరాలు క్షుణ్ణంగా కనిపించే విధంగా బిగించు కోవాలని, హాస్టల్ పరిసరాలు వెలుతురు కలిగి ఉండాలని,హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పూర్తి సమాచారం కలిగి ఉండాలని తెలిపారు. బాలికలయొక్క ప్రవర్తన,వారి కదలికలు గమనిస్తూ,వారితో ప్రేమగా మనసువిప్పి మాట్లాడి, వారి మానసిక ప్రవర్తనను గమనించి వారికి ఏవైనా ఇబ్బంధులు ఎదురైనచో తల్లి తండ్రి దృష్టికి తీసుకువెళ్లడం లేదా,ఏదైనా ఇబ్బందికరమైన, ప్రమాదకరమైన పరిస్థితి ఉంటే,హాస్టల్స్,వసతి గృహాల ప్రాంతం లో ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన,ఇబ్బందులకీ గురిచేస్తున్నారనే సమాచారం ఉన్నా వెంటనే పోలీస్ వారి దృష్టి కి తెచ్చినచో తగు చర్యలు చేపట్టగలమని,ఎల్లప్పుడూ పోలీస్ అందుబాటులో ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డి.సి.పి.ఎగ్గడి భాస్కర్,డి.సి.పి,మంచిర్యాల ఏ.సీ.పీ ఆర్.ప్రకాష్,యస్.ప్రమోద్ రావు.ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మంచిర్యాల, హైమ షి టీం ఇంచార్జ్ పాల్గొన్నారు.

# టీఎన్జీవో డైరీ,కలెండర్‌ను ఆవిష్కరణించిన జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్.

**మంచిర్యాల టౌన్,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఇంటిగ్రాటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐ డి ఓ సి )కార్యాలయం లో మంగళవారం జిల్లా పాలనధికారి దీపక్ కుమార్,జిల్లా అదనపు పాలనధికారి సభవత్ మోతిలాల్ తెలంగాణ నాన్



గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా క్యాలెండరు, డైరీ ఆవిష్కరించారు. అనంతరం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు నివాసంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా క్యాలెండరు,డైరీ



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి,కార్యదర్శి భూముల రామ్మోహన్,మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు,యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులకు,సభ్యుల,తదితరులు పాలుగోన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాసిపేట,జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అసిస్టెంట్ ఇంజనీర్ స్వర్ణలత తెలిపారు. 33కేవి కొండాపూర్ లో డ్యామేజ్ అయిన పాత అండర్ గ్రౌండ్ కేబుల్ తీసివేసి కొత్తది మార్చుట సందర్భంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

## - కొండు బాణేష్ రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి




**బెల్లంపల్లి,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్:** గద్దర్ ను విమర్శించడం తెలంగాణ ఉద్యమాన్ని కించపరచడమే అనిగద్దర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజాయుద్ధనౌక గద్దర్ ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకొని బేసరతుగా క్షమాపణ చెప్పాలని,తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన యుద్ధనౌక గద్దర్ పై అర్థర హితంగా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గుచేటు అని, బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారని, బిజెపి చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసని, గాంధీని చంపిన గాడ్సేది బిజెపి, ఆర్ఎస్ఎస్ కాద అని, వాస్తవానికి బిజెపిది హత్య రాజకీయాల చరిత్ర అని, దేశంలో హిందుత్వం పేరుతో అణగారిన వర్గాల ప్రజలను గుజరాత్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో మారణహోమం చేసిన బిజెపి ఈ దేశానికి ప్రమాదమని, దేశ స్వాతంత్ర్యంలో బిజెపి పాత్రే లేదని దేశంలో జరిగిన పోరాటంలో బీజేపీ పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడంలో బిజెపి నీచ రాజకీయాలు చేస్తూ దేశంలో మత అజెండాను అవలంబిస్తున్నారని,బిజెపి మూల్యం చెల్లించుకోక తప్పదని, మీ అవార్డులకు అందని ఉద్యమ శిఖరం గద్దర్ ఆయన ఊపిరి విశ్వమంతా పాకిపోయింది విశ్వాన్నేలా భష్మం చేస్తారు ఆయన ఆలోచన జనసంద్రం నిండా నిండిపోయింది, సముద్రాన్నెలా బంధి చేస్తారు, ఆయన సృజించిన ఊహ మస్తీ స్కంలో దావానంలా ఉరితాడు వేస్తారు, ఆయన ఆట ఆయన పాట ఆయన స్ఫూర్తి అమరం, అఖిలం,గద్దర్ కేవలం ప్రజాకవి మాత్రమే కాదు తెలంగాణ ప్రజల స్వరాన్ని ప్రపంచానికి వినిపించిన గొంతు, అలాంటి ప్రజాయుద్ధనౌక గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అనాగరికంగా ఉన్నాయి, బిజెపి పేరు చెప్పుకుంటూ ప్రతి వ్యవస్థను రాజకీయం చేయడం ఈ విధానం అయితే ప్రజలు కచ్చితంగా తగిన గుణపాఠం చెబుతారు. పద్మ పురస్కారాలు భారతీయ సమాజంలో విభిన్న రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి గుర్తింపు మాత్రమే కాదు అవి దేశ గౌరవానికి ప్రతీక అలాంటి పురస్కారాల మీద మీ విమర్శలు కించపరిచే ప్రయత్నం తప్ప వేరే ఉద్దేశం కనిపించడం లేదు. గద్దర్ పాటలు తెలంగాణ ప్రజలలో స్ఫూర్తిని నింపాయి, అలాంటి వ్యక్తిని అవమానించడం తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టే చర్యగానే ప్రజలు భావిస్తున్నారు. తెలంగాణ విప్లవ కవిని మాత్రం మీరు జీర్ణించుకోలేరా తెలంగాణ కవులను మీరెందుకు చిన్న చూపు చూస్తున్నారు.బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కేవలం గద్దర్ మీద మాత్రమే కాదు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పై కూడా దాడి, బండి సంజయ్ తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు బేసరతుగా క్షమాపణ చెప్పాలి అని కొండు బాణేశ్ రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందారపు రాజేష్ రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు, కొండ సాయికుమార్, కంబాల చందు, ఠాగూర్ శ్యాంసింగ్, రామయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు నివారణ కార్యక్రమం

**నస్పూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:** జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల డివిజన్ సామాజిక ఆరోగ్య అధికారి జి. రామమూర్తి



ఆధ్వర్యంలో, నస్పూర్ గ్రామంలో లెప్రోసీ వ్యాధి పై అవగాహన కల్పించి, ప్రజల చే ప్రతిజ్ఞా చేయించి నారు. తొందరగా వ్యాధిని గుర్తించి, ఎంఎ డి టి చికిత్స ద్వారా వ్యాధిని పూర్తిగా తగ్గించి, అంగవైకల్యం కలగకుండా చూడవచ్చని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు మంతెన వెంకటేష్, శ్రీమతి డి. పుష్ప, అక్తర్ బేగం, ఆశా కార్యకర్తలు సిపతి పావని, సిరిపురం మల్లేశ్వరి, పాల్గొన్నారు.

## ముగిసిన సదల్ పూర్ జాతర

**ఆదిలాబాద్,( బేల) : జనవరి 29 మేజర్ సూర్య న్యూస్:** మండలంలోని సదల్పూర్ శివారులోని మహాదేవ్, భైరందేవ్ జాతర



బుధవారం ఘనంగా ముగిసింది. ప్రతి ఏటా పుష్య మాసంలో ప్రారంభమయ్యేఈ జాతర వారం రోజులగా కొనిసాగి అమావాస్య రోజు ముగుస్తుంది. ముగింపు సందర్భంగా భజన బృందాలు, డప్పు చప్పుల మధ్య కోరంగి సోనరేవు దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కాలా దహి హండి నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. జాతర చివరి రోజు కావడంతో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటా లాడింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీతి అయోగ్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం

**తిర్యాణి జనవరి 29 సూర్య మేజర్ న్యూస్** తిర్యాణి మండలం నీతి కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో నీతి కార్యక్రమాలు భాగంగా మండలంలో అవసరం ఉన్న పనులపై నివేదిక పంపించడం జరిగిందని దానికి సంబంధించి 2.75 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అందులో ముఖ్యంగా డిజిటల్ రిక్వైర్మెంట్ లో బాగంగా 35 కంప్యూటర్స్, 10 ప్రింటర్లు, 35 ఎల్ఈడి టీవీలకు నిధులు రావడం జరిగిందని వాటిని ఆస్పత్రులు, జిల్లా పరిషత్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలతో పాటు మోడల్ అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు



చేయనున్నట్లు తెలిపారు. మండలంలో మోడల్ అంగన్వాడి కార్యక్రమంలో వంగ అయిదు మినీ అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఒక్కొక్క దానికి ఐదు 5 లక్షల చొప్పున నిధులు మంజూరు కాగా అవసరం ఉన్న గ్రామపంచాయతీలో స్థానిక రెవెన్యూ సిబ్బంది సహాయంతో స్థలాన్ని పరిశీలించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. 15 రోజుల్లో గా మండలంలోని అన్ని పాఠశాల పరిస్థితులు అవసరమైన పనుల జాబితా తయారుచేసి అందించాలని అధికారులకు సూచించారు. 30 లక్షలతో మహిళ సమాఖ్య భవనాన్ని నిర్మాణానికి అవసరమైన రూపకల్ప లను తయారుచేసి అందించాల్సిగా సంబంధిత సువాస్ కు సూచించారు. అనంతరం నీతి కార్యక్రమంలోని ఐదు విభాగాల్లో అధికారుల పనితీరు. ప్రోగ్రెస్ ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా సమాచారాన్ని అందించాలని పంచాయతీ కార్యదర్శులతో పాటు మండల అధికారులకు సూచించారు.



## ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు పులాజి బాబా కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేత

**ఇచ్చోడ, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్** మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామం పులాజీ బాబా కమిటీ అధ్యక్షులు కోతల్కర్ అరవింద్, కమిటీ సభ్యుడు కదం రంజిత్, బోథ్



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి 20వ ధాన్య కేంద్ర వార్షిక మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక ను అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు ఆదివాసి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాల టౌన్,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా కేంద్రం లో ని ఆర్ కె 6 మైన్ పై ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోజనరల్ సెక్రెటరీ అంతోటీ నాగేశ్వరరావు,ఎస్ఓఎం తిరుపతి, అధికారులు సేఫ్టీ ఆఫీసర్ కడాసి శ్రీనివాస్,వెల్ఫేర్ ఆఫీసర్ సిర్ర సురేందర్,ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేగల ప్రవీణ్,ఏరియా నాయకులు ఎర్రల శంకర్,ఎల్పుల ప్రవీణ్,చిలుక రామచంద్ర,పిట్ కార్యదర్శి కడమండ యూసఫ్,అసిస్టెంట్ కార్యదర్శి కొట్టే జాగర్, నాయకులు దాస్,మల్లేష్,సతీష్,తదితరులు పాలుగొన్నారు.




### మిద్దె చింత గ్రామానికి

## కరెంటు,రోడ్డు సౌకర్యం కల్పించాలి

**కడెం,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్** కడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన మిద్దె చింత, గ్రామానికి విద్యుత్ రోడ్డు సౌకర్యం కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం మిద్దె చింత గ్రామాన్ని,వారు సందర్శించి గ్రామస్తులతో సమావేశమై వారు మాట్లాడారు 50 కుటుంబాలు 250 జనాభా, కలిగిన ఆదివాసి గిరిజన గ్రామమైన




మిద్దెచింత గ్రామానికి నేటికీ కనీసం రోడ్డు సౌకర్యం లేని,దుస్థితి ఉండడం బాధాకరమన్నారు. గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసిన అతి తక్కువ కాలంలోనే ఆ లైన్లకు అప్పటి అటవీ అధికారులు అటవీ ఆంక్షలతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారన్నారు. ఆ తర్వాత సోలార్ కరెంటు ఏర్పాటుచేసిన అది పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. వెంటనే మిద్దె చింత గ్రామాన్ని ప్రభుత్వ అధికారులు సందర్శించి విద్యుత్ రోడ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగన్న,మాణిక్ రావు,బలవంతురావ్, దుందిరావ్,మూతి రావు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల అపార్

# తల్లిదండ్రుల బేజార్

**- ఆధార్ తరహాలో విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపునించేందుకు అపార్**
**- ఆధార్ పాఠశాల రికార్డులలో వివరాలు సరిపోలేకపోవడంతో విద్యార్థుల అవస్థలు- పుట్టిన తేదీ పేర్లు తప్పుగా నమోదు కావడంతో సరి చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యార్థులు- పాఠశాలలలోనే ఆధార్ క్యాంపులను నిర్వహించాలని వేడుకుంటున్న విద్యార్థులు తల్లిదండ్రులు**




**దిలావర్ పూర్,సూర్య మేజర్ న్యూస్**

కేంద్రప్రభుత్వం విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చేందుకు ఆధార్ తరహాలో అపార్ వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి విధానాన్ని తీసుకువచ్చింది. విద్యార్థుల యొక్క పాఠశాల రికార్డులను ,ఆధార్ వివరాలతో అపార్ ఐడిని క్రియేట్ చేయవలసి ఉంది. అపార్ ఐడి ద్వారా విద్యార్థుల యొక్క విద్యాభ్యాసం కుటుంబ వివరాలను డిజిటిలికరణ చేసి వారికి 12 నెంబర్లతో కూడిన అపార్ ఐడిని క్రియేట్ చేయనున్నారు. భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నత విద్య అడ్మిషన్ల కోసం మరియు ఉద్యోగాల కోసం అపార్ కీలకం కానుంది. అపార్ ఐడి క్రియేట్ చేయాలంటే విద్యార్థుల యొక్క ఆధార్ కార్డు మరియు పాఠశాల రికార్డులలో వివరాలు సరిపోళితే మాత్రమే ఆన్లైన్లో అపార్ ఐడి క్రియేట్ అవుతుంది. దాదాపుగా ప్రతి పదిమంది విద్యార్థులలో ఇద్దరి వివరాలు పాఠశాల రికార్డులకు ఆధార్ కార్డుకు సరిపోలేకపోవడంతో అపార్ ఐడి జనరేట్ కావడం లేదు. అయితే కొంతమంది విద్యార్థుల పేర్లు పాఠశాలలో ఒకరకంగా ఆధార్ కార్డులో మరొకరకంగా ఉన్నాయి. మరి కొంతమంది విద్యార్థుల పుట్టిన తేదీ పాఠశాలలో ఒకరకంగా ఉంటే ఆధార్ కార్డులలో మరొకరకంగా ఉండడంతో వారికి అపార్ ఐడి క్రియేట్ కావడం లేదు. దీంతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల రికార్డులలో మార్పులు చేసేందుకు ఉపాధ్యాయులకు అవకాశం లేకపోవడంతో ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులపై ఆధార్ కార్డులను సరి చేసుకోవాల్సిందిగా ఒత్తిడి తీసుకువస్తున్నారు. పాఠశాల రికార్డుల ప్రకారం ఆధార్ కార్డును సరి చేసేందుకు ఆధార్ సెంటర్‌కు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు అక్కడ కూడా అవస్థలు తప్పడం లేదు. సరియైన ధ్రువపత్రాలను తీసుకుపోకపోవడంతో ఆధార్ కార్డులలో వివరాలను సరి చేసేందుకు ఆపరేటర్లు ససేమీరా అంటున్నారు. ఆధార్ కార్డులో వివరాలను సరి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను కఠిన తరం చేయడంతో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు



ఎటుపాలుపోని పరిస్థితి నెలకొంది. గతంలో ఆధార్ కార్డులో పేర్లు తప్పుగా నమోదైతే మీ సేవ ద్వారా తీసుకున్న రెసిడెన్సి సర్టిఫికెట్‌తో వివరాలను సరిచేసుకునే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు అలాంటి అవకాశం లేదు. కేవలం బర్త్ సర్టిఫికెట్ ద్వారా మాత్రమే వివరాలను సరి చేస్తున్నట్లు ఆధార్ సెంటర్ నిర్వాహకులు తెలుపుతున్నారు. పొరపాటున పాఠశాల రికార్డులలో ఆధార్ కార్డులలో పుట్టిన తేదీ తప్పుగా నమోదైతే సరి చేసుకునేందుకు తంటాలు పడవలసి వస్తుంది. బర్త్ సర్టిఫికెట్ ప్రామాణికంగా ఆధార్ కార్డులలో పుట్టిన తేదీని సరిచేసుకునే అవకాశం ఉన్నప్పటికీ చాలామంది విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్ లేకపోవడంతో ఆధార్ కార్డులో పుట్టిన తేదీని మార్చుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అపార్ ఐడి క్రియేట్ కాకపోతే భవిష్యత్తులో విద్యార్థులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. కావున ఉన్నత అధికారులు స్పందించి విద్యార్థుల కోసం పాఠశాలల లోనే ప్రత్యేకంగా ఆధార్ క్యాంపులను నిర్వహించి విద్యార్థుల యొక్క ఆధార్ కార్డులను సరి చేయవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## జిల్లాలో తక్షణమే ఎం. ఎల్. సి. ఎన్నికల కోడ్ అమలు
## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జనవరి 29, సూర్య మేజర్ న్యూస్ :**

మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ నియోజకవర్గం పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున జిల్లాలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎం. సి. సి. నిబంధనలను సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ, 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చ్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు జరుగుతాయని, 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని, ఉల్లంఘించినట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నిర్మల్ ఆర్టీసీ డిపోకు అవార్డుల పంట

**నిర్మల్ జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా మంగళవారం ఆర్టీసీ కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రోషా ఖాన్ ఆదిలాబాద్ రీజియన్ కు సంబందించిన ప్రగతి చక్ర అవార్డులను మంచిర్యాల డిపోలో నిర్వహించారు. ప్రాణం పోతే తిరిగి రానిదని అందరూ రోడ్డు భద్రత రూల్స్ పాటించాలని ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఆదిలాబాద్ రీజియన్ లోని నిర్మల్ డిపో కు సంబందించిన అత్యంత ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రోషా ఖాన్ శాలువలతో సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు.ఆదిలాబాద్ రీజియన్‌లోనే నిర్మల్ డిపో మొదటి స్థానానికి అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్ కు బెస్ట్ కంట్రోలర్ అంజయ్య ప్రగతి చక్ర అవార్డుతో సత్కరించారు.బస్సులు నడుపుతూ 30 సం.రాల సర్వీసులో ఎలాంటి ప్రమాదం జరపకుండా డ్రైవింగ్ చేసినందులకు ఏ.ఎస్.నారాయణ,నర్సయ్య,జోగు రాజేశ్వర్,అసాధుల్లా, అలీం, హన్మంతు,అద్దె బస్డుల డ్రైవర్ లు దశరథ్,రఫీ లకు ప్రమాద రహిత అవార్డులు అత్యుత్తమ ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లు కే.మల్లేష్,రాజన్న,హెల్పర్ శ్యామ్ కు ప్రగతి చక్ర అవార్డులు ప్రదానం చేశారు.కార్యక్రమములో ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సొలొమాన్,డిప్యూటీ ఆర్.ఎమ్.( ఓ ) ప్రణీత్,మంచిర్యాల డిపోమేనేజర్ జనార్ధన్,ఆదిలాబాద్ డిపోమేనేజర్ కల్పన, ఆసిఫాబాద్ డిపోమేనేజర్ విశ్వనాథ్,భైంసా డిపో మేనేజర్ జి.హరి ప్రసాద్ పాల్గొన్నారు.

## మెడికల్ కార్డు కొరకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల నుండి దరఖాస్తులు ఆహ్వానం
## - పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్

**మందమర్రి, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వైద్య సౌకర్యం కోసం ఇస్తున్న మెడికల్ కార్డు (సిపిఆర్ఎంఎస్) కొరకు మార్చి 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు సింగరేణి యాజమాన్యం మరొక అవకాశం కల్పించిందని, పదవి విరమణ చెంది కార్డు పొందని వారు దరఖాస్తు చేసుకోవాలనీ ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఆర్ఎంఎస్,(ఎన్.ఈ) (కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెంట్ మెడికల్ స్కీం), (నాన్ ఎగ్జిక్యూటివ్) కార్డు కొరకు సింగరేణి యాజమాన్యం జారీచేసిన సర్క్యులర్ ప్రకారం ఇంతవరకు మెడికల్ కార్డు పొందని/రిటైర్ అయిన, అర్హత కలిగిన ఉద్యోగులు 60 వేల రూపాయల కంట్రిబ్యూషన్ తో ఈ పథకంలో చేరవచ్చునీ, ఇప్పటి వరకు ఏదైనా కారణాలతో మెడికల్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోని వారు, సింగరేణి యాజమాన్యం మరొక చివరి అవకాశం కల్పించిందని, ఇచ్చిన అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ స్కీములో సభ్యులుగా ఉన్నవారు లైవ్ సర్టిఫికెట్ సమర్పించుటకు ప్రస్తుతం ఉన్న పద్ధతులతో పాటు ఈమెయిల్ ద్వారా పంపించ వచ్చని సూచించారు.

## లక్ష డప్పులు వెయ్యిల గొంతుకలు అనే నినాదంతో మరో ఉద్యమానికి తరలి రండి

**రామకృష్ణాపూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్.**ఏబిసిడి వర్గీకరణకు సుప్రీం కోర్టులో అనుకూలంగా తీర్పును ఇవ్వడం జరిగింది, అదే రోజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణను అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణను అమలు చేయకుండా జాప్యం చేస్తూ కాలయాపన చేస్తుంది, కావున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరుగు లక్ష డప్పులు వెయ్యిల గొంతుకలు అనే నినాదంతో భారీ బహిరంగ సభతో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునివ్వడం జరిగింది, ఈ ఉద్యమాన్ని మాదిగలు, మాదిగ ఉప కులాలు తరలిరావాలని క్యాతనపల్లి మున్సిపాలిటీలో బుధవారం స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఏర్పాటు చేసిన సభలో పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ రాచర్ల సురేష్, డప్పుల సంఘం అధ్యక్షులు కళ్యాణ్,పోషం,కాలువల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివి
## డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**సారంగాపూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీకి నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్టి లేనివని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు,మాజీ మంత్రి దివంగత పొద్దుటూరి నర్సారెడ్డి ప్రథమ వర్ధంతి బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పిసిసి అధ్యక్షులుగా మంత్రిగా ప్రజలకు ఎంతో సేవచేసారని, నిర్మల్ నియోజకవర్గం ప్రజలు ముద్దుగా నర్సన్న బాపు అని పిలిచేవారని




గుర్తు చేశారు. ఆయన హయాంలో స్వర్ణ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని అన్నారు.తన సొంత భూమిని నిరుపేద ప్రజలకు పంచిన మహానీయుడని కొనియాడారు. మన మధ్యల నర్సరెడ్డి బాపు లేకున్నప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ ఆలీ మాట్లాడుతూ నర్సారెడ్డి బాపు అందరికీ మర్యాద ఇచ్చేవాడని నా తండ్రి కూడా ఎన్నో సందర్భంలో నాకు చెప్పాడని నర్సరెడ్డి బాపు విగ్రహం ఏర్పాటు కోసం నా వంతు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది ,పీసీసీ అధ్యక్షులు సాధ సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య నిర్మల్ రూరల్ పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, ఆయనగారి పోశెట్టి ,డిసిసిబి డైరెక్టర్ ,మాజీ మార్కెట్ చైర్మన్ లు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మరియు కొంతం గణేష్ గాజుల రవి కుమార్ అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టోల్ ప్లాజా కార్మికుల సమ్మె

**సోన్, జనవరి 29 సూర్యా మేజర్ న్యూస్:**

గంజాల్ టోల్ ప్లాజాలో పనిచేస్తున్న కార్మికుల సమ్మె కొనసాగింది. టోల్ ప్లాజా కార్మికులకు మద్దతు తెలిపిన నిర్మల్ బిజెపి అధ్యక్షుడు అంజి కుమార్ రెడ్డి తో పాటు బిజెపి నాయకులు ఉన్నారు. కొత్తగా కాంట్రాక్టు తీసుకున్న టోల్ ప్లాజా యాజమాన్యం కార్మికుల పట్ల అవలంబిస్తున్న వైఖరి గురించి ఎంపీ నగేష్ తో ఫోన్లో మాట్లాడటం జరిగిందని, ఎంపీ టోల్ ప్లాజా కార్మికుల సమస్యల గురుంచి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డీ కి వివరిస్తామని కార్మికులకు న్యాయం జరిగెల చూస్తామని ఎంపీ హామీ ఇవ్వటం జరిగిందని తెలిపారు. వీరితో పాటు బీజేపీ నాయకులు పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డీ, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బిజెపి మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, హరీష్ రెడ్డి,సరికెల గంగన్న,శ్రీనివాస్,టోల్ ప్లాజా కార్మికులు, తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**మందమర్రి, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజాయుద్ధనౌక గద్దర్‌ను విమర్శించడం తెలంగాణ ఉద్యమాన్ని కించపరచడమేనని, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేశరతుగా క్షమాపణ చెప్పాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా మందమర్రి పట్టణ అధ్యక్షులు మొయ్య రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రాజస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన యుద్ధనౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. గద్దర్ కేవలం ప్రజాకవి మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల స్వరాన్ని ప్రపంచానికి వినిపించిన గొంతుక అని అలాంటి ప్రజాయుద్ధనౌక గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అనాగరికంగా ఉన్నాయని అన్నారు. బండి సంజయ్ తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు బేశరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.